RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 378 పేజీలు : 6 వెల: రూ : 2 శనివారం , 8- జూన్ 2024

# మిత్రపక్షాల నేతగా మోదీ ఏకగ్రీవ ఎన్నిక




చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లపై మోదీ ప్రశంసల జల్లు కురిపించారు. పవన్ అంటే పవన్ కాదు ఒక తుఫాన్ అన్నారు. ఏపీలో చంద్రబాబు చారిత్రాత్మక విజయం సాధించారన్నారు. పవన్ వల్లే ఏపీలో భారీ విజయం లభించిందని కీర్తించారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మోదీ ప్రసంగించారు. ముందుగా ఎన్డీయే మిత్రపక్షాల కార్యకర్తలకు శిరసువంచి నమస్కరిస్తున్నానన్నారు మోదీ. ఎన్డీయే గెలుపుకు శ్రమించిన కార్యకర్తలందరికీ అభినందనలు తెలిపారు. ఇవాళ పార్లమెంట్ సెంట్రల్‌హాల్‌లో జరిగిన సమావేశంలో ఎన్డీయేపక్ష నేతగా నరేంద్రమోదీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మోదీ పేరును రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదిస్తే అమిత్‌షా, నితిన్ గడ్కరీ బలపరిచారు. ఎన్డీయేపక్ష నేతగా 3వ సారి ఎన్నికైన నరేంద్రమోదీ.. ప్రధానిగా సేవలు అందించబోతున్నారు. ఎన్డీయే పక్ష సమావేశానికి హాజరైన మోదీ.. రాజ్యాంగానికి ప్రణామం చేసి ఉద్వేగంగా కనిపించారు. ఆ తరువాత పార్లమెంటరీ పక్షనేతగా ప్రసంగించిన మోదీ కార్యకర్తలను ఆకాశానికి ఎత్తేశారు. 22రాష్ట్రాల్లో ఎన్డీయే మిత్రపక్షాలు కలిసి ఉన్నాయన్నారు. విశ్వాసం అనే బంధం తమను కలిపిందని అన్నారు. ఎండనకా, వాననకా కష్టపడి పనిచేసి విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తల గురించి ఎంతచెప్పినా తక్కువే అవుతుందన్నారు. అయితే ప్రభుత్వం నడపడానికి అందరి సహకారం అవసరం అన్నారు. అందుకే మిత్రపక్షాల మద్దతు తీసుకున్నానన్నారు.గోవా, ఈశాన్య రాష్ట్రాల్లో క్రైస్తవులు ఎక్కువగా ఉన్నారన్నారు. తనపై నమ్మకంతో దేశ బాధ్యతలు అప్పగించారన్నారు. భారత స్ఫూర్తికి మన ఎన్డీయే కూటమి ఉదాహరణ అన్నారు.ఎన్డీయే అనేది భారతదేశపు ఆత్మ అని కొనియాడారు. ఎన్నికలకు ముందే కూటమి గట్టి విజయం సాధించడం ఒక గొప్ప చరిత్ర అన్నారు. ఇవి నాకు భావోద్వేగ క్షణాలని వివరించారు. ఏపీలో ప్రజలు ఎన్డీయే కూటమికి చారిత్రాత్మక విజయం అందించారన్నారు. తెలుగురాష్ట్రాల్లో ప్రజలు ఎన్డీయేని బలపరిచారని చెప్పారు. గెలుపును ఎంత ఆస్వాధిస్తామో, పరాజితులను కూడా అంతే గౌరవిస్తామన్నారు. ఈ సందర్భంగా ఇండియా కూటమి నేతలను విమర్శించారు. తమిళనాడులో ఎన్డీయే కూటమికి సీట్లు రాకపోవచ్చు.. అక్కడ ఏం జరుగుతుందో ముందుందు ఉంటుందని చెప్పారు. ఇక విజయం సాధించి ఇక్కడికి వచ్చిన ప్రతిఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. ఆదివాసీలు అధికంగా ఉన్న 10 రాష్ట్రాల్లో ఎన్డీయేకు అత్యధిక స్థానాలు ఇచ్చారన్నారు. అలాగే ఆదివాసీలు ఎక్కువగా ఉన్న 7 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నామని గుర్తు చేశారు. క్వాలిటీ ఆఫ్ లైఫ్, గుడ్ గవర్నెన్స్ అందిస్తామని మాట ఇచ్చారు. ఇదే ఎన్డీయే స్ఫూర్తి అని పేర్కొన్నారు. 30 ఏళ్లుగా దేశంలో ఎన్డీచే కూటమి నడుస్తోందని చెప్పారు. పేదరిక నిర్మూలనతోనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. గత పదేళ్లలో పేదరికాన్ని నిర్మూలించామన్నారు. రానున్న రోజుల్లో కూడా మరింత అభివృద్ధికి, విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ అగ్రనేతలు, కూటమి నేతలు మోదీకి సాదర స్వాగతం పలికారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నితీష్ సహా 9 మంది ఎన్డీయే మిత్రపక్షాల నేతలు వేదికపై ఉన్నారు. దీంతో ఇవాళ పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో సందడి వాతావరణం కనిపించింది. కూటమి నేతలతోపాటు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంలు, ముఖ్యనేతలు కూడా హాజరయ్యారు.

## సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు..



వాస్తవ తెలంగాణ న్యూస్ :ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరే వేళాయింది. సుమూహుర్తం ఖరారైంది. ఈ నెల 12.. బుధవారం. ఉదయం 11.27 నిమిషాలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సం చేస్తారు. గన్నవరం పరిధిలోని కేసరపల్లి ఐటీపార్క్ సమీపంలోని సువిశాల ప్రాంతంలో ప్రమాణస్వీకార సభా ఏర్పాట్లు జోరందుకున్నాయి. ప్రమాణస్వీకారోత్సవ వేడుక అమరావతిలోనే . వేదిక తాడేపల్లిలో అనే ప్రచారం జరిగింది. రాయపూడి లేదంటే ఉద్దండ్రాయునిపాలెం పేర్లు కూడా విన్పించాయి. ఆ తరువాత బ్రహ్మానందపురం పేరు తెరపైకి వచ్చింది. ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, పార్టీ నేతలు, అధికారులతో కలిసి బ్రహ్మానందపురంలో స్థలాన్ని పరిశీలించారు. సభా నిర్వహణకు స్థలం విశాలంగానే ఉన్నప్పటికీ రావడానికి వెళ్లడానికి మార్గం ఒకటే ఉండడంతో సుముఖత వ్యక్తం చేయలేదాయన. మరింత అనువైన ప్రదేశం కోసం ఆరా తీశారు అచ్చెన్నాయుడు.ఆ క్రమంలోనే గన్నవరం ఏరియాపై దృష్టిసారించారు. ఎట్టకేలకు కేసరపల్లి ఐటీ పార్క్ దగ్గర సువిశాల ప్రదేశాన్ని ఎంపిక చేశారు. పక్కనే హైవే ఉంది. ప్రజలు రావడానికి అనువుగా ఉంటుంది. పైగా ఎయిర్‌పోర్టు కూడా కూతవేటు దూరంలో ఉంది. సో.. వీఐపీల కోసం ప్రత్యేకంగా హెలిప్యాడ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉండదు. గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా సభా స్థలికి చేరుకోవచ్చు. ఇలా అన్ని విధాల అనువుగా ఉండడంతో ఈ ప్రదేశంలోనే ప్రమాణస్వీకారోత్సవ ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. వెనువెంటనే చకాచకా పనులు కూడా ప్రారంభమయ్యాయి.




## కుండపోత వర్షం పడే ఛాన్స్.



వాస్తవ తెలంగాణ న్యూస్ : హైదరాబాదీ.. బీ అలర్ట్. ఈరోజు హైదరబాద్‌లో కుండపోత వాన కురిసే అవకాశం ఉందంటూ హెచ్చరించింది వాతావరణ శాఖ. ఇప్పటికే వాతావరణం ఒక్కసారిగా చల్లబడిపోయింది. కొన్నిరోజులుగా సాయంత్రం పూట ఉరుములు, మెరుపులతో ఒక మోస్తరు వర్షం కురు-స్తుంది. ఇక ఈరోజు సా.5 గంటల తర్వాత నుంచి అర్ధరాత్రి వరకు భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని తెలిపింది వాతావరణ శాఖ. నగరవాసులు జాగ్రత్తలు తీసుకోవాలంటూ జీహెచ్ఎంసీ అల్టర్ చేసింది. అటు సహాయక చర్యల కోసం %ణ=ఖీ% బృందాలను సిద్ధం చేస్తోంది జీహెచ్ఎంసీ.హైదరాబాద్‌లో కొద్దిపాటి వర్షం కురిసిన చాలు రహదారులు జలమయం అవుతుంటాయి. వర్షం కారణంగా రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతుంటారు. ఐతే వర్షాలుంటాయన్న వాతావరణ విభాగం హెచ్చరికలతో అలర్ట్ అయిన జీహెచ్ఎంసీ కమిషనర్%శొ% రోడ్లపై వరద నీరు నిలవకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు కూడా పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు రాత్రికి కూడా నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఏపీలో ఈ జిల్లాలకు పిడుగులతో తేలికపాటి వర్షాలు



నైరుతి రుతుపవనాలు తెలంగాణ, కోస్తాంధ్రలోని మిగిలిన భాగాలు, దక్షిణ ఛత్తీస్‌గఢ్ %డ% దక్షిణ ఒడిశాలోని కొన్ని ప్రాంతాలు, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో మిగిలిన భాగాలు %డ% వాయువ్య బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాల్లో మరింత ముందుకు సాగడానికి రాబోయే 3-4 రోజుల్లో పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని విపత్తుల సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. రాయలసీమ వద్ద ఉన్న ఆవర్తనం ఇప్పుడు దక్షిణ తెలంగాణ మరియు పరిసర ప్రాంతాల్లో విస్తరించి ఉందని తెలిపారు.శనివారం ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, బాపట్ల మరియు పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

## పాలనపై ఫోకస్ పెట్టిన సీఎం రేవంత్..



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇక నుండి రోజు సచివాలయానికి రాన్నున్నారు. గత రెండు నెలలుగా ఎన్నికల కోడ్ నేపథ్యంలో సచివాలయానికి దూరంగా ఉన్నారు సీఎం రేవంత్. మార్చి 16 నుండి జూన్ 6 వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంది. దీంతో సీఎం పరిపాలనాపరమైన అంశాలకు దూరంగా ఉన్నారు. సమీక్షలు, సమావేశాలు నిర్వహించడానికి, అధికారులను కలవడానికి అనుమతి లేకపోవడంతో సీఎం తన నివాసం జూబ్లీహిల్స్ నుండే కార్యక్రమాలు నిర్వహించారు. ఇక పార్లమెంట్ ఎన్నికల ప్రచారాలను కూడ అక్కడి నుండే నిర్వహించారు సీఎం రేవంత్. అత్యవసర సమావేశాలు, సమీక్షలు ఉంటే కూడా అధికారులకు పలు సూచనలు ఇచ్చారు తప్ప అదేశించడానికి వీలు లేకుండా పోయింది. సచివాలయానికి వచ్చిన తరువాత కొన్ని అత్యవసరాలకు సంబంధించిన అంశాలపై సీఎం సమీక్షించనున్నారు. ధాన్యం కొనుగోలుతో పాటుగా, విత్తనాల కోరత, వర్షాలు, వరదలకు సంబంధించిన వాటిపై అధికారులతో సమీక్షించారు. దీనితో పాటు పలు ముఖ్యశాఖలపై కూడా అధికారులతో చర్చలు జరిపారు. అప్పుడు కోడ్ అందుబాటులో ఉండటంతో పూర్తి స్థాయిలో సమీక్షించడానికి నిబంధనలు అడ్డువచ్చాయి.ఇక కోడ్ కొనసాగుతుండగానే కేబినేట్ సమావేశం నిర్వహించాలని సర్కార్ నిర్ణయించింది. కానీ అందుకు ఎన్నికల సంఘం ప్రభుత్వానికి షాక్ ఇచ్చింది. కేబినేట్ సమావేశం కోసం నిర్ణయించిన మే 18 రోజున ఈసీ నుండి సమాధానం రాలేదు. దీంతో సమావేశం కోసం రాత్రి వరకు మంత్రులు, అధికారులు వేచి చూసారు. దీంతో సీఎం కేబినేట్ పర్మిషన్ రాకపోవడంతో వాయిదా వేశారు. మళ్లి ఈసి పర్మిషన్ రావడంతోనే మే 21 న నిర్వహించుకున్నారు. ఆ సమావేశంలో తెలంగాణ అవతరణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దాని కోసం ఈసీ అనుమతి కోరి ఉత్సవాలను నిర్వహించారు.



## హెూమియోపతి హాస్పిటల్ లో తృటిలో తప్పిన ప్రమాదం

రామంతపూర్, జూన్ 7( వాస్తవ తెలంగాణ ) : ఉప్పల్ రామంతాపూర్ లోని ప్రభుత్వ హెూమియోపతి హాస్పిటల్ లోని ఇన్ పేషంట్ మేల్ వార్డ్ లో అకస్మాత్తుగా స్లాబ్ సీలింగ్ పెచ్చులు ఊడిపడ్డాయి. ఈ ప్రమాదంలో ఒక పీజీ విద్యార్థిని స్నేహిత, అక్కడే పనిచేస్తున్న హెడ్ నర్సు మీద పడటం తో పీజీ విద్యార్థినికి తలపై గాయం అయింది. వెంటనే స్థానిక ఓ ప్రైవేటు ఆసుపత్రి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. అలాగే హెడ్ నర్సు సునీత కి స్వల్ప గాయాలయ్యాయి. ప్రస్తుతానికి ఇద్దరికీ ఎలాంటి ప్రమాదం లేదని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. వార్డులను మరమ్మత్తులు చేయాలని రోగుల బంధువులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ ఆసుపత్రులకు నూతన భవనాలు నిర్మించాలి




**-రామంతపూర్ ప్రభుత్వ హెూమియోపతి ఆసుపత్రిలో పెచ్చులు ఊడిన ఘటనలో గాయపడిన వైద్య విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాలి**

**-ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్**



రామంతపూర్, జూన్ 7( వాస్తవ తెలంగాణ ): రామంతపూర్ ప్రభుత్వ హెూమియోపతి ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ వార్డ్ లో సీలింగ్ పెచ్చులు ఊడిన ఘటనలో గాయపడిన వైద్య విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాలని,రాష్ట్ర వ్యాప్తంగా శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ ఆసుపత్రులకు నూతన భవనాలు నిర్మించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది.ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో రామంతపూర్ లోని ప్రభుత్వ హెూమియోపతి ఆసుపత్రిలో జరిగిన ఘటన ప్రదేశాన్ని ఏ ఐ వై ఎఫ్ బృందం పరిశీలించడం జరిగింది. ఈ ఘటనలో మొదటి సంవత్సర వైద్య విద్యార్థిని స్నేహిత తలకు బలమైన గాయమై,తీవ్ర రక్తస్రావంతో 8 కుట్లు పడ్డాయని, హెడ్ నర్స్ సునీత కు స్వల్ప గాయాలయ్యాయని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ గాయపడిన వారిని ఆసుపత్రికి తెసుకెళ్లకుండా నిర్లక్ష్యం కనబర్చారు.ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపర్చాల్సిన బాధ్యత పాలకులపై ఉన్నదని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రులు ప్రస్తుతం మృత్యుకూపాలుగా మారాయని, రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రభుత్వ ఆసుపత్రులు శిథిలావస్థకు చేరాయని, మౌలిక సదుపాయాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రధానంగా రామంతపూర్ లోని ఈ హెూమియోపతి ఆసుపత్రికి ఇటీవల 10లక్షల గ్రాంట్ విడుదల అయిందని. మరమ్మతులు, ఇతర సదుపాయాల కోసం విడుదల చేశారని సూపరింటెండెంట్ లక్ష్మీ దేవి తమకు చెప్పారన్నారు. కానీ, ఆ నిధులను సక్రమంగా వాడనందునే ఈ ఘటన జరిగిందని వారు ఆరోపించారు. నాణ్యత పాటించకుండా తూతూమంత్రంగా పనులు చేసి, కేవలం రంగులతో ఆసుపత్రి భవనాన్ని ముస్తాబు చేశారని ఎద్దేవా చేశారు. తక్షణమే ఈ వార్డులో ఉన్న పేషంట్ లను ఇతర వార్డు లకు మార్చాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా హెూమియోపతి ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్ ల మధ్య సమన్వయం కొరవడిందని, ఘటన జరిగినా ప్రిన్సిపాల్ అందుబాటులో లేరని, ఇటీవల జరిగిన సదరు ఆసుపత్రి మరమ్మతులు పనులన్నీ ప్రిన్సిపాల్ లింగ రాజు నేతృత్వంలో జరిగాయని, ఈ పనులలో అలసత్వం, నాణ్యత పాటించకుండా చేస్తున్న పనులను సూపరింటెండెంట్ హెచ్చరించినా నిర్లక్ష్యంగా ప్రిన్సిపాల్ వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. వీరి నిర్లక్ష్యంతో ఈరోజు జరిగిన ఘటన వల్ల ఇద్దరికి గాయాలయ్యాయని వారు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ శాఖ తక్షణమే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని, నిర్లక్ష్యం కనబర్చిన ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర సమితి నేతలు శేఖర్,మాజీద్, అనీల్ కుమార్, మహేష్, గిరి బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రంగనాథ స్వామి నవమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు



**-ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు**





ఉప్పల్, జూన్ 7( వాస్తవ తెలంగాణ న్యూస్ ): హెచ్ బి కాలనీ కృష్ణానగర్ కాలనీ శ్రీ గోదా తాయారు రంగనాథ స్వామి దేవస్థానంలో రంగనాథ స్వామి నవమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రీరంగగిరిపై రంగనాథస్వామి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు శుక్రవారం ఉదయం సుప్రభాత సేవతో ఉత్సవ కార్యక్రమం ప్రారంభమైంది.ఉదయం ప్రభాత ఆరాధన అనంతరం తిరుప్పావై, ప్రాబోదకి ఆరగింపు జరిగాయి.ధ్వజారోహణం కార్యక్రమానికి ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి , స్థానిక కార్పొరేటర్లు జె.ప్రభుదాస్ , పి.దేవేందర్ రెడ్డి లు స్థానిక నాయకులు స్వామివారి సేవా కైంకర్యంలో పాల్గొన్నారు. ప్రాబోదకి అనంతరం ద్వార తోరణ ధ్వజకుంభారాధన, చతుస్థానార్చన అనంతరం అగ్ని ప్రతిష్ఠ, మూలమంత్రహవనం జరిగాయి. 10-30కు వైనతేయ ప్రతిష్ఠ, ధ్వజపట ఆరాధన, ధ్వజారోహణం, గరుడబలి, ప్రసాద నివేదన అనంతరం ఆ ప్రసాదాన్ని సంతానార్థులైన జంటలకు వితరణ చేయడం జరిగింది.కన్నులపండువగా జరిగిన ధ్వజారోహణం అనంతరం నిత్యపూర్ణాహుతి, తీర్థప్రసాద వితరణ జరిగాయి.శ్రీరంగగిరి వైభవం భాగ్యనగరమంతా వ్యాపించి, నగరానికే ఈ కొండ గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా మారిందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దేవాలయ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్ రావు ,ఆకుల మహేందర్, జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాల్లో తోడుంటానని మాట ఇచ్చాను





**ప్రజల సమస్యల కోసం నిరంతరం శ్రమిస్తా : పరమేశ్వర్ రెడ్డి**



ఉప్పల్, జూన్ 7( వాస్తవ తెలంగాణ ): ఎన్నికల సమయంలో ప్రజలతో తోడుంటానని ప్రజలకు ఇచ్చిన మాట కోసం ప్రజా సమస్యల కోసం నిరంతరం పాటు పడతానని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ, నాచారం, రామంతపూర్, మల్లాపూర్, కుషాయిగూడ, చిలుక నగర్ తదితర ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను తెలుపుకునేందుకు ఆయన నివాసానికి వచ్చారు. ప్రజలు తమ సమస్యలను పరమేశ్వర్ రెడ్డికి తెలిపి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం ఉందా లేకపోయినా రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. తాను నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఆయన వివరించారు.

# నాచారం డివిజన్ లో అభివృద్ధి పనులు తర్వాత గతిన ప్రారంభించాలి






**-కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్**

నాచారం, జూన్ 7( వాస్తవ తెలంగాణ ):ఎన్నికల కోడ్ ఉండడంవల్ల చాలా రోజుల నుండి అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయని వాటిని వెంటనే ప్రారంభించాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. అలాగే వర్షాకాలం వచ్చేస్తున్న ఇంకా కూడా నాచారం పెద్దనాల డీసిల్టింగ్ పనులు చేయలేదని ఫిర్యాదు చేయడం జరిగింది బాబా నగర్ ఎస్ టి పి నుండి నల్లచెరువు వరకు ఉన్న ట్రంక్ లైన్ పై చాలా కాలనీల వర్షపు నీటి లైన్ లు కలపబడ్డాయి కానీ ఈ ట్రంక్ లైన్ కుఎలాంటి మెయింటెనెన్స్ చేయకపోవడం వల్ల వర్షాకాలంలో ఎక్కడైనా పైప్ లైన్ మధ్యలో జామ్ అయితే చాలా కాలనీలు ముంపుకు గురైవుతాయని జోనల్ కమిషనర్ కు వివరించారు. అలాగే ఇందిరానగర్ లో ఉన్న ట్రంక్ లైన్ లోని సిల్ట్ తొలగింపు పనులు చేపట్టాలని జోనల్ కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు సాయిజన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రజలకు సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి : కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్







హబ్సిగూడ, జూన్ 7 ( వాస్తవ తెలంగాణ ): వర్షాకాలంలో ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ అధికారులకు సూచించారు.హబ్సిగూడ డివిజన్ రామ్ రెడ్డి నగర్ లో శుక్రవారం కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ రామ్ రెడ్డి నగర్ లో స్థానిక సమస్యలపై జిహెచ్ఎంసి అధికారులతో సమావేశం నిర్వహించారు. రాబోయే వర్షాకాలం లో డ్రైనేజ్ సమస్య మంచినీళ్లలో డ్రైనేజీ నీళ్లు కలవడం జరుగుతుంది. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించడం జరిగింది. జిహెచ్ఎంసి అధికారులు త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు .వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపడతామని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ. ఈ సాయికిరణ్, శానిటేషన్ విభాగం డి. ఈ. ఈ. చందన, జలమండలి ఏఈ రవీందర్, రామ్ రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బత్తుల నాగరాజు యాదవ్, పెంటవెల్లి వెంకన్న, ఇరుపాటి లక్ష్మణ్, అనేం అశోక్ కుమార్, పుట్ట కృష్ణ, సింగ జోగి మల్లేష్ స్థానికులు పాల్గొన్నారు.

# పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొన్న మల్లిబాబు



ఖమ్మం వాస్తవ తెలంగాణ : పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్. కారేపల్లి మండలం గిద్దవారిగూడెం గ్రామానికి చెందిన కన్నెబోయిన చంద్రశేఖర్ - సుజాతల కూతురు చి. మేఘన, కు పుష్పాలంకరణ వేడుక మరియు కుమారుడు చి.అనుదీప్ కు పంచ కట్టు వేడుక కార్యక్రమం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ దంపతులు పాల్గొని చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అక్కడకు విచ్చేసిన యాదవ కుల బంధువులును ఆప్యాయంగా పలకరించి న సందర్భంలో గొర్రెల స్కాం ప్రస్తావన గురించి మాట్లాడుతూ దీనిపై జిల్లా వ్యాప్తంగా గొర్రెల పెంపకం దారుల అవగాహన సదస్సు ఏర్పాటు చేసి చర్చించాల్సిన అవసరం ఉన్నదని, త్వరలో దీనిపై కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈర్ల కోటి, ఇమ్మడి తిరుపతయ్య, కడారి ఉపేందర్, వడ్డే నాగేశ్వరరావు, పుట్ట ఉపేందర్, దేగల ఉపేందర్, లింగయ్య బుచ్చిబాబు తదితర యాదవ బంధువులు పాల్గొన్నారు

# కాకర్లవీర బాబుకు నివాళులర్పించిన సిపిఎం నాయకులు



కూసుమంచి వాస్తవ తెలంగాణ: ఈరోజు కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ సభ్యులు కామ్రేడ్ కాకర్ల వీరబాబు క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతూ మరణించిన వార్త తెలియగానే పార్థివ దేహాన్ని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు గారు, సిపిఎం పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుగ్గ వీటి సరళ గారు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బసిరుద్దీన్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి, మండల సెక్రటేరియట్ సభ్యులు తోటకూరి రాజు మండల కమిటీ సభ్యులు చీర్ల రాధాకృష్ణ పాల్గొని పార్టీవ దేహాన్ని పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు.

# ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్నను ఘనంగా సన్మానించిన

## -ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి



ఆర్మూర్ జూన్ 07, వాస్తవ తెలంగాణ న్యూస్ :నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లా పట్టబద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కి ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. మొన్న జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలవడంతో ఈ సందర్భంగా పట్టభద్రుల నిరుద్యోగ యువతకు అండగా ఉంటూ సమస్యలపై పోరాటం చేస్తానని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలపడం జరిగింది

# వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న గిడ్డంగుల శాఖ చైర్మన్



కూసుమంచి వాస్తవ తెలంగాణ : తిరుమల శ్రీవారి దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ది.07.06.2024 తిరుమల తిరుపతి దేవస్థానం నందు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు దర్శించుకున్నారు..తెలంగాణ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని తిరుమల వెంకటేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పదేళ్లపాటు అహర్నిశలు కష్టపడితేనే అధికారంలోకి వచ్చామన్నారు. ప్రజలు ఆశించిన్నట్లే కాంగ్రెస్ పరిపాలన ఉంటుందని నాగేశ్వరరావు గారు తెలిపారు..

# కుశాయిగూడ డిపో నందు సికింద్రాబాద్ రీజియన్ స్థాయి అవార్డు కార్యక్రమం.

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :శుక్రవారం నాడు






కుషాయిగూడ డిపో నందు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సికింద్రాబాద్ రీజియన్ స్థాయి త్రై మాసిక పురస్కారముల కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రేటర్ హైద్రాబాద్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ వి.వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై రీజియన్ పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 24 మంది ఉ ద్యోగులకు అవార్డుల తో సన్మానం చేశారు. ఆ తదుపరి ఎస్క్యూటివ్ డైరెక్టర్ రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ సంస్థ ఉద్యోగులు సహనంగా 2017 %ా=జ% జీతం తీసుకున్న సందర్భంలో మరింత భాధ్యత , ఒర్పుతో విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధి కొరకు పాల్పడుతూ రాబోయే రోజుల్లో సంస్థను ఆర్థికంగా బలోపేతం చేసి 2021 %ా=జ% కూడా అందరికీ స%ూ% తోషదాయకంగా వచ్చే విధంగా కృషి చేయాలని కోర్కుంటూ డిపో నూతనంగా నిర్మించుకున్న సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ హాల్ నీ గ్రేటర్ హైదరాబాద్ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ కుశ్రు శా ఖాన్ సాబ్,డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆపరేషన్ భీం రెడ్డి గారు,రీజియన్ పరిధిలోనీ 11 డిపో ల మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు,సూపర్వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు

# లోక్ అదాలత్ విజయవంతం చేయాలి

## లక్ష్మి శారద జిల్లా జడ్జ్




వాస్తవ తెలంగాణ /మెదక్ టౌన్ : గౌరవ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ ఆదేశాల మేరకు గౌరవ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, మెదక్ శ్రీమతి లక్ష్మి శారద అధ్యక్షతన 08.06.2024న పెండింగ్ కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా కోర్టు, మెదక్ ప్రాంగణంలో నిర్వహించబడుతుందని జితేందర్ సెక్రెటరీ, మరియు సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, మెదక్ ఒక ప్రకటన ద్వారా తెలియచేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్, మెదక్ జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహించబడుతుంది. లోక్ అదాలత్ లో ప్రజలు మరియు కక్షి దారులు తమ పెండింగ్ లో ఉన్న రాజీ చేసుకునే అవకాశం ఉన్న కేసులలో రాజీ కుదుర్చుకుని కేసులను సత్వరంగా రాజీ కుదుర్చుకోవాలని కోరారు మరియు జాతీయ లోక్ అదాలత్‌లో తమ కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని అభ్యర్థించారు. లోక్ అదాలత్ లో ఎక్కువ మొత్తంలో కేసులను రాజీ కుదుర్చుకుని లోక్ అదాలత్ ని విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో 10 తోపుడు బండ్ల వితరణ




ఆర్మూర్ జూన్ 07, వాస్తవ తెలంగాణ న్యూస్ :రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో పట్వారి గోపికృష్ణ అధ్యక్షతన రోటరీ పి.డి.జి హనుమంత్ రెడ్డి తండ్రి నల్ల వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థంగా ఆర్మూర్ లోని చిరు వ్యాపారులకు 1,60,000 /- విలువ గల 10 తోపుడు బండ్లని వితరణగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ కూలికోసం కూటికోసం అలమటించే అభాగ్యులకు ఉపాధి కోసం చిరు వ్యాపారాలు చేసుకుంటున్న నిరుపేదలకు సొంతగా తోపుడు బండిలేని వారికి చేయూతనందిస్తూ పది తోపుడు బండ్లని వితరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు పట్వారీ గోపికృష్ణ మాట్లాడుతూ నిరుపేదలకు బాసటగా రోటరీ సేవలు ఎల్లప్పుడూ ఉంటాయని, స్పాన్సర్ హనుమంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి పట్వారి తులసి, కోశాధికారి లక్ష్మీనారాయణ,కాంతి గంగారెడ్డి ,విజయసారథి, చరణ్ రెడ్డి, పద్మ మురళి, పుష్పకర్ రావు, రాజేందర్,రాం ప్రసాద్,ఆనంద్, వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో బేటి బచావో-బేటి పడావో.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో కంది మండలంలోని అంగన్వాడీ కేంద్రంలో బేటి బచావో-బేటి పడావో. కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. బాలికలకు ఉన్న పేరు పెట్టి ఆమె పేరు మీద మొక్కలు ప్రతి మహిళ పేరుమీద ఒక మొక్కను నాటితే ఆ మొక్క పెద్దదై రాబోయే తరానికి వృక్షంలో మారుతుందని తెలిపారు ప్రతి ఇంట ఒక మహిళ పేరున ఒక ముక్క నాటాలనిమహిళా కేంద్రం కోఆర్డినేటర్ పల్లవి అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ అశ్వినిత, మెడికల్ ఆఫీసర్ రామమణి తదితరులు పాల్గొన్నారు.

# మొలగవల్లి గ్రంథాలయంలో ఘనంగా వేసవి శిబిరం ముగింపు కార్యక్రమం.





ఆలూరు జూన్ 07 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు మండలం పరిధిలోని మొలగవల్లి గ్రామంలో గల గ్రంథాలయంలో పౌర గ్రంథాలయ శాఖ ఆంధ్రప్రదేశ్ మరియు రాష్ట్ర విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో తలపెట్టిన ' వేసవి విజ్ఞాన శిబిరం' కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి కె విజయభాస్కర్ శుక్రవారం రోజు ముగింపు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రంథాలయ అధికారి విద్యార్థులకు కథలు చెప్పడం జరిగినది, అనంతరం విద్యార్థులచే కథలు చెప్పించడం, మరియు పుస్తక పఠనం చేయించడం జరిగినది. అదేవిధంగా ముగింపు కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు నృత్య ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ గ్రంథాలయం నందు వేసవి శిబిరం నందు యోగా కథలు చెప్పడం పుస్తక పఠనం, యోగా, లెక్కలు, ఆంగ్లంలో మాట్లాడడం, చదరంగం, నృత్యం, పాటలు, ఆటలు కంప్యూటర్ తరగతుల నందు శిక్షణ ఇవ్వడం జిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాలన్నీ కూడా విద్యార్థులకు గ్రంథాలయానికి అలవాటు చేయడం కోసమేనని కావున విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె విజయభాస్కర్ ,ప్రధానోపాధ్యాయుడు తిరుమల రావు , రామాంజనేయులు మరియు విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకులాలను సద్వినియోగం చేసుకోండి

## బీఆర్ఎస్ ముస్లిం మైనారిటీ కమిటీ వినతి



జవహర్ నగర్, జూన్ 7 (వాస్తవ తెలంగాణ): కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మైనారిటీ గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ కమిటీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ అండ్ కాలేజ్ మేడ్చల్ బాయ్స్ అండ్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ లో అడ్మిషన్స్ కోసం అన్ని మసీదుల దగ్గర క్యాంపులు ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వం తెలంగాణలోని ముస్లిం మైనార్టీ పిల్లల భవిష్యత్తు కోసం గత ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ లు ఏర్పాటు చేసినట్టు వారు పేర్కొన్నారు. అందులో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం లో బాలుర కోసం బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ జగన్ గూడా లో అలాగే గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ రాంపల్లి ఎక్స్ రోడ్ దగ్గర ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ముస్లింలు తమ పిల్లలను 5%ష్ట్ర% క్లాస్ నుండి మొదలుకొని ఇంటర్ వరకు ఫ్రీ ఎడ్యుకేషన్ ఫ్రీ హాస్టల్ ఫ్రీ యూనిఫామ్ అన్ని తెలంగాణ గవర్నమెంట్ అందజేస-ౖన్నదని చెప్పారు.జవహర్ నగర్ లోని ప్రతి ముస్లిం మైనార్టీ సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచు కోవాలని వారు కోరారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం ప్రారంభం






**ఎన్.శంకర్,మండల విద్యాధికారి**

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా: సదాశివపేట మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూర్ లో ప్రభుత్వ ఆదేశానుసారం బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల విద్యాధికారి ఎన్.శంకర్, ఆత్మకూరు గ్రామంలోని బుడగ జంగం కాలనీలో ఇంటింటికి ప్రచారం చేసి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, మా పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని గత సంవత్సరం 10వ తరగతిలో 100% రిజల్ట్ వచ్చిందని, తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మపర్సన్ అమృతమ్మ గారు, పాఠశాల ఉపాధ్యాయులు రామ కోటయ్య,సందీప్ కుమార్, నాగేశ్వర్,శ్రీనివాసరావు,అంతయ్య ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కరామతుల్లా, ప్రభాకర్ రెడ్డి,వార్డ్ మెంబర్ కృష్ణ, సిఆర్పి. నిరంజన్, పి.టి.ఐ.శంకర్, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు. తర్వాత సదాశివపేట మండలంలోనీ ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలకు నోట్ బుక్ పంపిణీ చేయడం జరిగింది.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కొండాపూర్ మండల విద్యాధికారి బీమ్ సింగ్ అన్నారు మండల కేంద్రమైన కొండాపూర్ లో శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పిల్లలను చేర్పించాలని కరపత్రాలు విడుదల చేసి రెండవ రోజు నిర్వహించినటువంటి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని ఇంటింటికి తిరిగి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఉపాధ్యాయులు మహిళా సంఘాల సభ్యులు చేత ప్రతిజ్ఞ చేయించారు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బాటల్లో నాణ్యమైన ఉపాధ్యాయులతో పాటు పుస్తకాలు, నోటు పుస్తకాలు కూడా ఉచితంగా అందిస్తామని తెలిపారు ఈ



కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం :పట్నం సునీత మహేందర్ రెడ్డి



కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) :కూకట్ పల్లి నియోజకవర్గం చెందిన పలువురు నాయకులు శుక్రవారం కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో సునీత మహేందర్ రెడ్డిని కలిశారు. కాంగ్రెస్ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి తనకు మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పించారని వారికి నేను రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులే వారి ఓట్లు బిజెపికి వేయించారని అందు మూలంగానే తాను పరాజయం పాలయానని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో డిపాజిట్ రాని బిజెపి ఎలా గెలుపొందుతుందని అన్నారు. ఇక బిఆర్ఎస్ శకం ముగిసిపోయిందని ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మేలు జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల కుటుంబాలను ఆదుకుంటారని అన్నారు. ప్రజలకు సేవ చేస్తూ. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. నిరుపేదలకు న్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బిజెపి, బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు. ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు, కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, కే రమేష్, రజిత ,జోజమ్మ, అరవింద్ రెడ్డి ,మేకల మైకల్ ,అబ్దుల్ బాకీ, శేఖర్ ఎక్స్ కౌన్సిలర్ ,శైలేష్ యాదవ్, పొడుగు అప్పారావు, ఫణి కుమార్, మాజీ అధ్యక్షుడు రాజేందర్, ఆసిఫ్ ,బాబ్జి కుమార్, బచ్చు మల్లి, రవికుమార్, నితీష్ గౌడ్, లుంగీ రాజు, సంధ్య గారు, సుందరి, లక్ష్మీ అరవింద, సాయి తేజ గౌడ్ పొన్నం, రేణుక, విజయలక్ష్మి ,సుకన్య, తదితరులు పాలుగోన్నారు.

# సంగారెడ్డి పట్టణంలోని నేతాజీ నగర్ లో బడిబాట కార్యక్రమం.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి మున్సిపాలిటీ లోని నేతాజీ నగర్ లో రెండవ రోజు బడిబాట కార్యక్రమాన్ని పాఠశాల సిబ్బంది నిర్వహించారు. ఈ సమావేశానికి సిఆర్పి దత్తు హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మౌలిక సదుపాయాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి పిల్లలను గవర్నమెంట్ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. డ్రెస్సులు మరియు నోటు పుస్తకాలు అన్ని అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి ఉపాధ్యాయులు వీణా దేవి విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో రాయితీ కల్పించాలి

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా. సదాశివపేట పట్టణంలో టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్టు,డాక్టర్ తనుగుల జితేందర్ రావు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టీ.వై.జె.ఎఫ్ యూనియన్ సభ్యుల పిల్లలకు వారు చదివే ఆయా ప్రాంత ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో వసూలు చేస్తున్న ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇందులో భాగంగా డాక్టర్ జితేందర్ రావు ఆదేశానుసారం శుక్రవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి






షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలోనే కాకుండా యావత్ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు తమ వృత్తిలో భాగంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ సమస్యలపై పోరాటం సాగిస్తున్నారని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టులపై ప్రభుత్వానికి సానుకూల దృక్పథం ఉందని అన్నారు. ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల విషయంలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించడం సమంజసమే అని అన్నారు. జిల్లాలోని ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలతో త్వరలోనే చర్చించి జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ ను నెరవేర్చడానికి కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు స్పందించి జర్నలిస్టుల పిల్లల ఫీజుల విషయంలో సానుకూలంగా స్పందిస్తారనీ ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారిని కలిసిన వారిలో టీ.వై.జె.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మడపతి టీ వై జె ఎఫ్ సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జగత్ కృష్ణ రాజశేఖర్,టీ.వై.జె.ఎఫ్ సంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ టీ. వెంకటేష్,టీ.వై.జె.ఎఫ్ పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్షుడు పట్లోళ్ల హరీష్ రెడ్డి,టీ,వై,జె,ఎఫ్ పటాన్చెరు మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో బడిబాట కార్యక్రమం.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి పట్టణంలో మున్సిపాలిటీలోని కల్వకుంట ప్రాంతంలో మొదటి రోజు బడిబాట కార్యక్రమాన్ని గురువారం పాఠశాల సిబ్బంది నిర్వహించారు. ఈ సమావేశానికి సీఆర్పీ దత్తు హాజరై మాట్లాడుతూ. 6 నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలందరినీ పాఠశాలలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజులవాని ఉపాధ్యాయులు అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో సమర్థవంతంగా నిర్వహిస్తున్న అమావాస్య అన్నదానం



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : పేదల ఆకలి తీరుస్తున్న అమావాస్య అన్నదానం ఐ వి ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని ముఖ్య కేంద్రాలలో పట్టణాలలో మున్సిపల్ లో అమావాస్య అన్నదానం సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ఐ వి ఎఫ్ రాష్ట్ర కోశాధికారి తూప్రాన్ మున్సిపల్ కౌన్సిలర్ కొడిప్యాక నారాయణ గుప్తా తెలిపారు తూప్రాన్ మున్సిపాలిటీ కేంద్రమైన సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద చంద వీరయ్య చందా లక్ష్మణరావు పేరుతో వారి కుమారులు చంద్ర శ్రవణ్ కుమార్ చందా వికాస్ గుప్త ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం నిర్వహించడం తో ప్రజలు అన్నదానాన్ని స్వీకరిస్తున్నారని అన్నారు పూర్వీకుల పేరున ఆర్య వైశ్యులు అన్నదానం నిర్వహించడం దేశంలోనే ప్రథమమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజలు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అన్నదానం నిర్వహించిన దాత చంద వికాస్ గుప్తను నారాయణ గుప్తా శాలువతో తో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఐ.వి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు నర్సింలు ఐ వి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కంటాల రాజేశ్వర్ గుప్తా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోవూరు శ్రీనివాస్ గుప్తా అమావాస్య అన్నదానం కమిటీ చైర్మన్ ఉప్పల నాగరాజు ఆర్యవైశ్య యూత్ అధ్యక్షులు దేవత శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి నేతి సాగర్ పట్టణ ఐ వి ఎఫ్ అధ్యక్షులు ఉప్పల అశోక్ గుప్త ఐవిఎఫ్ యూత్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కో డి ప్యాక నాగరాజు గుప్తా వైశ్య సంఘం నాయకులు దేవత రాజుల గుప్తా,అశోక్, సంతోష్ కుమార్ మాలే కుమార్ భాస్కర్ నగేష్ చందా నారాయణ, బుక్క విజయ్. కోడి ప్యాక లక్ష్మణరావు గబ్బుల సిద్ధి రాములు గంప రఘుపతి రమేష్ పట్టణ ఆర్యవైశ్య సభ్యులు ఐవీఎస్ సభ్యులు పాల్గొన్నారు

# మట్టి మాఫియాతో అవినీతి కి పాల్పడుతున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి.



**శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ నేత డిమాండ్.**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపల్ పట్టణ పరిధిలో గల పదో వార్డు వెంకటాపూర్ (పి. టీ ) గ్రామ శివారులోని 213,164,165,166 ప్రభుత్వ భూములు మట్టి మాఫియా కబ్జాలకు గురై పూర్తిగా సాగుకు పని కి రాకుండా చేస్తూ వేలాది రూపాయలు లంచాల రూపంలో అధికారులకు ముట్ట చెబుతూ లక్షల రూపాయలు సంపాదిస్తున్న మట్టి మాఫియా అక్రమంగా మట్టి మాఫియాకు మండల స్థాయి అధికారులు మట్టి పర్మిషన్ లు ఇస్తూ ప్రభుత్వ భూములను మట్టి మాఫియా వ్యక్తులకు అప్పగించి ముడుపులు తీసుకుంటూ చోద్యం చూస్తున్నా అధికారులు . గ్రామస్తులు సంబంధిత రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేసిన పేర్లు మట్టి మాఫియా వ్యక్తులకు ఫోన్ నంబర్లు ఇస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు , మాఫియా వ్యక్తులు ఇచ్చే మామూలుకు అలవాటు పడిన అధికారులు అటువైపు కూడా కన్నెత్తి చూడకపోవడం విడ్డూరం అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా తూప్రాన్ మండల స్థాయి అధికారులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యక్షంగా ఇట్టి భూములను పరిశీలించి ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భవనాలకు గాని క్రీడా స్థలాలకు గాని నిరుపేదలకు ఇళ్ల స్థలాలను గాని కేటాయించాలని గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి కోరుతున్నారు , వెంటనే మట్టి మాఫియాను విచ్చల విడిగా ప్రభుత్వ భూముల నుండి మట్టి కొట్టుకోవడానికి పర్మిషన్ ఇచ్చిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని పదో వర్డు ప్రజలు కోరుతున్నారు

# నారాయణఖేడ్ సురేష్ సెట్ కర్ విజయోత్సవ ర్యాలీ.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీని భారీగా నిర్వహించారు. జయ రాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా సురేష్ శేఖర్ ఎన్నికైన సందర్భంగా భారీ విజయోత్సవ ర్యాలీని చేపట్టారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జనాలకు సురేష్ సెట్ గారు వందనాలు తెలుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. మీ అందరి కృషితో నన్ను గెలిపించడం మీ అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ మీ యొక్క అభిమానం నాపై ఉండి గెలిపించినందుకు ఎల్లవేళలా మీ కృషికి వాడు పడతానని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ పట్లల్ల సంజీవరెడ్డి తో కలిసి సురేష్ శేఖర్ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ మంగళ పేట్ దర్గా మాత ఆలయం నుంచి శివాజీ చౌక్ వరకు కొనసాగింది. ర్యాలీ సందర్భంగా పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు.

# జిన్నారంలో బడిబాట ర్యాలీ




జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం ఉపాధ్యాయులు సిబ్బంది బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మొదటి రోజు సందర్భంగా ఉపాధ్యాయులు సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మృదుల, ఉపాధ్యాయులు ప్రవీణ్, కిరణ్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ శైలజ, పిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు వేసిన ఓటర్లకు ధన్యవాదాలు:గోదావరి అంజిరెడ్డి





పటాన్ చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని గురువారం స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ. మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు ను ఓట్లు వేసి గెలిపించిన సంగారెడ్డి పటాన్ చెరు నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్స్ పంపిణీ



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్రెడ్డి కమిషనర్ మంగతాయారితో కలిసి శుక్రవారం యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా ఎస్పీకి శ్రీరామ శీల శోభయాత్ర ఆహ్వాన పత్రిక అందజేత.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లాలో ఈనెల 16న నిర్వహించే శ్రీ రామ శీల శోభయాత్ర ఆహ్వాన పత్రికను జిల్లా ఎస్పీ రూపేష్కు శ్రీశ్రీ జ్యోతిర్వాసు విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి గారు. ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. శోభయాత్ర గణేష్ గడ్డ గణపతి దేవాలయం నుంచి పోతిరెడ్డిపల్లి చౌరస్తా మీదుగా పసల్వాదిలోని ఆశ్రమం వరకు శోభయాత్ర జరుగుతుందని తెలిపారు. ఈ చుట్టుపక్కల గ్రామాల వారు శోభయాత్రకు రావలసిందిగా మహేశ్వర శర్మ సిద్ధాంతి గారు తెలిపారు.

# గ్రూప్ వన్ పరీక్ష కేంద్రాలకు బందోబస్తు ఎస్పి రూపేష్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లాలో ఈనెల తొమ్మిదిన జరిగే గ్రూప్ బి1పరీక్ష కేంద్రాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పి రూపేష్ తెలిపారు. 16 పరీక్ష కేంద్రాల్లో 9672 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే అభ్యర్థుల కోసం ప్రధాన కోడళ్ళ వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. సంగారెడ్డి ఏరియా మొత్తం 144 సెక్షన్ లో అమల్లో ఉంటుందని ఆయన తెలిపారు. గుంపులు గుంపులుగా ఉండరాదని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పాక్‌పై చిరస్మరణీయ విజయం..



## ఐసీసీ అరుదైన క్లబ్‌లో అమెరికా

ఐసీసీ టోర్నీల్లో పసికూనలు పెద్ద జట్లకు షాకివ్వడం తరచూ జరిగేదే. ఒకప్పుడు బంగ్లాదేశ్, కెన్యా, ఐర్లాండ్, నెదర్లాండ్స్ జట్లు సంచలనాలకు కేరాఫ్ అయితే.. ఇప్పుడు యూఎస్ఏ(%ఖూూ%) జట్టు అద్భుత విజయాలతో దూసుకుపోతోంది. తొలి పోరులోనే 196 పరుగుల టార్గెట్‌ను ఊదేసిన అమెరికా మాజీ చాంపియన్ పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించింది. దాంతో, పొట్టి ప్రపంచకప్ చరిత్రలోనే గుర్తుండిపోయే రికార్డు నెలకొల్పింది. పాక్‌పై అమెరికా విజయానికి ఐసీసీ అరుదైన క్లబ్‌లో చోటు దక్కింది.మెగా టోర్నీలో పెద్ద టీమ్‌లకు షాకిచ్చిన ఐదో జట్టుగా ఆతిథ్య యూఎస్ఏ రికార్డు పుటల్లోకి ఎక్కింది. పొట్టి ఫార్మాట్ అంటేనే రికార్డు విజయాలకు, సంచలనాలకు నెలవు. అందుకు తగ్గట్టే ఈ మెగా టోర్నీ రెండో సీజన్‌లోనే నెదర్లాండ్స్ జట్టు సంచలనం సృష్టించింది. ఇంగ్లండ్‌పై అద్భుత విజయం నమోదు చేసి ఔరా అనిపించింది. ఆద్యంతం ఉత్కంఠ రేపిన పోరులో డచ్ జట్టు ఆఖరి బంతికి జయభేరి మోగించింది. ఆ తర్వాత 2016 ఎడిషన్‌లో అఫ్గనిస్థాన్ చిరస్మరణీయ విజయం సాధించింది. బలమైన వెస్టిండీస్‌ను 6 పరుగుల తేడాతో మట్టికరిపించింది. రెండేండ్ల క్రితం ఆస్ట్రేలియా ఆతిథ్యమిచ్చిన వరల్డ్ కప్‌లో నమీబియా రికార్డు విక్టరీ కొట్టింది. మాజీ చాంపియన్ ఇంగ్లండ్‌పై డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం 5 పరుగులతో గెలిచి క్రికెట్ ప్రపంచాన్ని నివ్వెరపరిచింది.

# సెప్టెంబర్‌లో 'దులీప్ ట్రోఫీ'.. దేశవాళీ క్రికెట్ షెడ్యూల్ ఇదే..!



భారత క్రికెట్ బోర్డు శుక్రవారం దేశవాళీ క్రికెట్ 2024–25 షెడ్యూల్ విడుదల చేసింది. ఎర్ర బంతితో నిర్వహించే దులీప్ ట్రోఫీ తో సీజన్ ఆరంభం కానుంది. అనంతపూర్ వేదికగా సెప్టెంబర్ 57 తొలి మ్యాచ్ జరుగనుంది. ఈ టోర్నమెంట్‌లో పురుషుల సీనియర్ సెలక్షన్ కమిటీ ఎంపిక చేసిన నాలుగు జట్లు పాల్గొననున్నాయి.అనంతరం వరుసగా ఇరానీ కప్ రంజీ ట్రోఫీలు నిర్వహించనున్నారు. అయితే.. ఈసారి రెండు విడతలుగా రంజీ పోటీలు జరిపేందుకు బీసీసీఐ నిర్ణయించింది. రెడ్ బాల్ క్రికెట్ టోర్నీలు పూర్తవ్వగానే వైట్ బాల్ క్రికెట్ మ్యాచ్‌లు షురూ అవుతాయి. తొలుత సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ.. ఆ వెంటనే విజయ్ హజారే ట్రోఫీ ఉంటుంది. ఈ రెండు టోర్నీలు ముగిశాక రంజీ ట్రోఫీ రెండో విడత మ్యాచ్‌లు జరుగుతాయి.

# ఓటీటీలోకి వచ్చేసిన సత్యం రాజేశ క్రైమ్ థ్రిల్లర్ 'టెనంట్'



గతేడాది 'మా ఊరి పొలిమేర' 2 సినిమాతో సూపర్ హిట్ అందుకున్నాడు టాలీవుడ్ నటుడు సత్యం రాజేశ్. ఈ సినిమా అనంతరం ఆయన ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం టెనంట్ ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ చిత్రానికి వై.యుగంధర్ దర్శకత్వం వహించాడు. ఏప్రిల్ 19నన థియేటర్లలో విడుదలై మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది ఈ చిత్రం. తాజాగా ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. ఈ చిత్రాన్ని మహాతేజ క్రియేషన్స్ బ్యానర్ పై మోగుళ్ళ చంద్రశేఖర్ రెడ్డి నిర్మించారు. రవీందర్ రెడ్డి .ఎన్ సహా నిర్మాత. మేఘా చౌదరి, చందన పయావుల, భరత్ కాంత్ ఇతర కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి సాహిత్య సాగర్ సంగీతం అందించారు.కథ విషయానికి వస్తే.. గౌతమ్ (సత్యం రాజేష్), రిషి (భరత్ కాంత్) ఇద్దరి పక్కపక్క టెనెంట్స్ జీవితంలో జరిగే కథ. గౌతమ్ తన మరదలు సంధ్య (మేఘ చౌదరి) ని కొత్తగా పెళ్లి చేసుకొని తన ఫ్లాట్ కి తీసుకు వస్తాడు. ఇక రిషి ప్రేమించిన అమ్మాయి శ్రావణి (చందన పయావుల).. ఇంటిలో వాళ్ళు తనకి పెళ్లి సంబంధాలు చూస్తున్నారని, హైదరాబాద్ రిషి ఫ్లాట్ కి పారిపోయి వచ్చేస్తుంది. ఈ క్రమంలోనే అనుకోకుండా గౌతమ్ భార్య సంధ్య చనిపోతుంది. కొద్ది రోజులకు రిషి, శ్రావణి బిల్డింగ్ పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంటారు. అసలు సంధ్య ఎందుకు చనిపోయింది రిషి ఎలా ప్రమాదానికి గురయ్యాడు..? అసలు శ్రావణి ఏమైంది..? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# మూడు రోజుల్లో 'కల్కి' ట్రైలర్.. కల్కి నుంచి అమితాబ్ కొత్త లుక్ వైరల్!




టాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్టులలో 'కల్కి 2898 %ూాణ%' ఒకటి. పాన్ఇండియా స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాను వైజయంతి మూవీస్ బ్యానర్‌పై అశ్విన్ దత్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. మహానటి ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. దీపికా పదుకొనే, దిశా పటానీ కథానాయికలుగా నటిస్తుండగా.. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూన్ 27న ప్రేక్షకుల ముందుకు సినిమా రానుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ప్రభాస్ అభిమానులు ట్రైలర్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ ట్రైలర్‌ను జూన్ 10న విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. దీనితో పాటు గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ ప్లాన్ చేయనున్నట్లు సమాచారం.అయితే ట్రైలర్ మరో మూడు రోజుల్లో విడుదల కానుందని తాజాగా మరో అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాలో బాలీవుడ్ మెగాస్టార్ అమితా బచ్చన్ కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. అశ్వద్ధామాగా ఆయన కనిపించబోతున్నారు. ఇప్పటికే అభితాబ్ లుక్‌ని పరిచయం చేస్తూ గ్లింప్స్ రిలీజ్ చేశారు. తాజాగా ట్రైలర్‌ను ఇంకా మూడు రోజులే ఉంటూ అమితాబ్ బచ్చన్ కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో అశ్వత్థామ పాత్రలో అమితాబ్ బచ్చన్ గూస్ బంప్స్ తెప్పిస్తున్నాడు. ఈ పోస్టర్‌లో అమితాబ్ బచ్చన్ ఒక చేతిలో ఆయుధం, మరో చేతి పెద్ద కర్ర పట్టుకుని కనిపించారు.

# పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం

### తారా ప్రభుత్వ కళాశాల

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డిలో జిల్లా. సదాశివపేట ఎన్ఎస్ఎస్ విభాగాలు, ఎన్ వై కే లు, విత్ యు ఫౌండేషన్ సహకారంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పుర-స్కరించుకొని హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. తమ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా వివిధ రకాలైన మొక్కలను నాటడం జరిగిందని, మొక్కలు వాతావరణంలోని ప్రమాదకరమైన కార్బన్డయాక్సైడ్ వంటి వాయువులను పిలుచుకొని, జీవరాశికి కావలసిన ఆక్సిజన్ ను అందిస్తాయని ప్రతి ఒక్కరు కనీసం సంవత్సరంలో ఒక మొక్క నైనా నాటి దానిని పరిరక్షించడం వృత్తిగా పెట్టుకోవాలని తెలిపినారు. చెట్లు పర్యావరణ పరిరక్షణలో ప్రధాన పాత్రను వహిస్తాయని, ప్రపంచంలో ఆధునికీకరణ, నగరీకరణ పేరుతో మానవుడు అడవులను నరికి వేయడం చాలా ఆందోళనకరమని, ఇది భూమిపై వేడి తాపాన్ని పెంచి, గ్లోబల్ వార్మింగ్ కు కారణం అవుతుందని, ఇది అదే విధంగా కొనసాగితే భవిష్యత్తు తరాల మనుగడమే ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపినారు. కావున పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ చెట్లను పెంచడంలో భాగం పంచుకోవాలని, చెట్లు మానవుడికి అన్ని రకాలుగా ఉపయోగపడుతున్నాయని, అటువంటి చెట్లను నరికి వే-యకుండా ప్రతి ఒక్కరూ అడవుల పెంపకాన్ని ప్రోత్సహించాలని



,అప్పుడే ఈ భూమిపై జీవరాశి మనుగడకు అవకాశం ఉంటుందని తెలిపినారు. తమ కళాశాలలో ఈరోజు నిర్వహించిన హరితహారం కార్యక్రమానికి కావలసిన చెట్లను హైదరాబాదు కేంద్రంగా పనిచేస-్తున్న విత్ యు ఫౌండేషన్ సమకూర్చిందని, తాము ఫౌండేషన్ సహకారంతో ప్రతి నెల కనీసం 1500 రూపాయల విలువ కలిగిన చెట్లను నాటడం విధిగా పెట్టుకున్నామని, ప్రధానంగా తమ కళాశాల తరపున విత్ యు ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశం, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ పద్మజ, కళాశాల బోధన మరియు బోదనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన డిసిసిబి చైర్మన్.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహను ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ గురువారం సంగారెడ్డి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి గారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవేందర్ శాఖ పరమైన అంశాలను మంత్రితో చర్చించారు. రైతులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని, సకాలంలో రైతులకు రుణాలు అందించాలని చైర్మన్ దేవేందర్ కు మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. రైతులకు శాఖపరమైన ఇబ్బందులు ఏవి కలవకుండా చూడాలని చిట్టి దేవేందర్ కు సూచించారు.



# రండి మన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పిద్దాం..



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ మండలం నాగులపల్లి గ్రామంలో నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని నాగులపల్లి గ్రామంలో తూప్రాన్ మండల నోడల్ అధికారి పార్వతీ సత్యనారాయణ బడిబాట కరపత్రాన్ని విడుదల చేస మొదటి రోజు నిర్వహించినటువంటి ప్రొఫెసర్ జయ శంకర్ బడిబట కార్యక్రమన్ని గురువారం రోజున ఏఏపిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నామని , ఇంటింటికి తిరిగి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు, పిల్లలకు నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటేనే ఉన్నతమైన చదువులు చదివి ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తారని మన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేరిపిద్దాం వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం అని ప్రధానోపాధ్యాయులు కోటి నర్సింగరావు పేర్కొన్నారు , ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కమల, ప్రధానోపాధ్యాయులు కోటి నర్సింగరావు, ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, యశోద, సుజాత, జ్యోతి, గ్రామ కార్యదర్శి సంతోష్, గ్రామ పెద్దలు అబ్బూరి బాలేష్ , దుర్గయ్య, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మారపల్లి గ్రామంలో నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని. కొండాపూర్ ఎంఈఓ భీమ్ సింగ్ అన్నారు. కొండాపూర్ మండలం మారేపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంజీవరావు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పిల్లలు గవర్నమెంట్ పాఠశాలలో చదువుకుంటేనే ఉన్నతమైన చదువులు చదివి ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తారని ప్రధానోపాధ్యాయుడు సంజీవరావు తెలిపారు.

# శనీశ్వరుడికి మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు.

సంగారెడ్డి జిల్లా వాస్తవ తెలంగాణ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ జహీరాసంఘం మండలంలోని బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమం ఆవరణలో గురువారం మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనీశ్వ-రునికి వేద పండితుల మంత్రోచ్ఛానాల మధ్య ఆశ్రమ పీఠాధిపతి ఆవోదూత గిరి మహారాజ్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈరోజు దస్తగిరి ఆశ్రమంలో శనీశ్వరుడికి పూజలు చేస్తే శని తొలగిపోతుందని ఆవదూత మహారాజ్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి టిపిసిసి కార్యనిర్వాక అధ్యక్షురాలు డాక్టర్ గీతారెడ్డి తదితరులు హాజరయ్యారు.



# ప్రత్యేక అలంకరణ తో భక్తుల కోసం శ్రీ నల్లపోచమ్మ అమ్మవారు

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 06 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామ శివారులో మంజీర నది ఒడ్డున అతి పూరితమైన ప్రసిద్ధి చెందిన శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఏడు వారాలు మహోత్సవం సందర్భంగా ఈ రోజు నాలుగోవ గురువారం శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి ఆలయ అర్చకులు శ్రీకాంత్ స్వామి అమ్మవారికి పంచామృతాలు, గంగాజలంతో అభిషేకం, కుంకుమా-ర్చన పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారికి నుదుట పసుపు కుంకుమ తిలకం దిద్ది పట్టువస్త్రాలు సమర్పించి,పలు ద్రవ్యాలు వివిధ రకాల సుగంధ పుష్పాలంకరణ చేశారు.తదుపరి అమ్మవారికి ఆలయ అర్చకులు శ్రీకాంత్ స్వామి అమ్మవారికి హారతి సమర్పించి నైవేద్యం నివేదన చేశారు.



# కార్యకర్తల కృషి ఫలితంగానే మెదక్లో బిజెపి ఘనవిజయం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా కార్యకర్తల అందరి కృషి ఫలితంగానే మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి బిజెపి విజయం సాధించిందని జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలు అధికార పార్టీని కాదని బిజెపి ఓట్లు వేసినట్లు తెలిపారు. కేంద్రంలో మరోసారి నరేంద్ర మోడీ ప్రధాని పీఠాన్ని అలంకరిస్తున్నారని వివరించారు. మెదక్ జిల్లాలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా రఘునందన్ రావును కార్యకర్తల కృషి ఫలితమే ఆయన విజయమని ఆమె తెలిపారు



# నాగల్గిద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ గెలుపు సంబరాలు



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 06 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండలంలో నిన్న వెలువడిన ఎన్నికల ఫలితలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్ భారీ మెజారిటీ తో గెలవడం తో ఈరోజు నాగల్గిద్దా మండల్ కేంద్రంలో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్ ఆధ్వర్యంలో లో బాణా సంచాలు కాల్చి పెద్ద ఎత్తునా సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమం లో %జూఖుఎం% చైర్మన్ శ్రీకాంత్,ఎంపీటీసీ పండరి నాథ్, సంజీవ్ పాటిల్.మాజీ సర్పంచ్ బస్వారాజ్, శాంతయ్య స్వామి.సంతోష్ పటేల్, సోపాన్ రావు పటేల్,విజయ్ కుమార్ స్వామి, ఓంకార్ స్వామి, సచిన్ పాటిల్.అనిల్ పాటిల్. రహీం.అమరేష్.మల్లికార్జున స్వామి.ఓంకార్.చెందు బరమశెట్టి.రాజు కోటే.గణపతి.బాబూరావు.నాందేవ్ .సుభాష్ . మరియూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కలరు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపురం కలిసిన గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు



కూసుమంచి వాస్తవ తెలంగాణ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు 07.06.2024 తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు హైదరాబాద్ లో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.. ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసిన రాయల నాగేశ్వరరావు గారిని అభినందించారు.

# జహీరాబాద్ ఎంపీ కు శుభాకాంక్షలు తెలిపిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 06 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :

దేశం వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్ గెలుపు పొందిన సందర్భంగా గురువారం హైదరాబాద్ స్వగృహంలో నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మరియు డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖరరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఎంపీ సురేష్ షేట్కార్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఖేడ్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులకు ప్రతి ఒక ఓటర్లకు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028